# 5 వేల పోస్టులకు డిఎస్సీ నిర్వహిస్తారా ?

## డిఎస్‌సి అభ్యర్థుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**కంగ్టి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** శాసన సభ సాక్షిగా 13వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించిన సిఎం కెసిఆర్ 5వేల పోస్టులకు డిఎస్సీ నిర్వహించడం ఎన్నికల స్టంట్ అని డిఎస్‌సి అభ్యర్థుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టివివిఎస్ వ్యవస్థాపన అధ్యక్షులు మఠం శివానందస్వామి ఆరోపించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రోస్టర్ ద్వారా ప్రకటించిన ఖాళీలు అత్యధికంగా ఉర్దూమీడియం పోస్టులే కావడం, ఆయా కేటగిరీవారిగా పరిశీలిస్తే కొన్నిట్లో సున్నాలు ఉన్నాయని, మరి కొన్నింటిలో సింగిల్ డిజిట్‌లే ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. సిఎం ప్రకటించిన 13వేల ఉద్యోగాల తో పాటు పదోన్నతులతో ఖాళీగా ఏర్పడే 7వేల పోస్టులకు డిఎస్సీ నిర్వహించాలని సూచించారు. 20వేల ఉద్యోగలకు డిఎస్సీ నిర్వహించకుంటే అభ్యర్థుల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదన్నారు. ఉద్యోగల కోసం ఏళ్లతరబడి 4 లక్షల మంది ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం స్పందించి 20వేల ఉద్యోగాల కోసం డిఎస్సీ నిర్వహించాలని శివానందస్వామి సూచించారు.


మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కొండపాక, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు, బిల్లులను చెల్లించాలంటు కార్మికులు సిఐటీయు నాయకులతో కలిసి సమ్మె నోటీస్‌ను మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళవతి మాట్లాడుతూ సిఐటియు పోరాట ఫలితంగా సీఎం కేసీఆర్ మార్చి 15న అసెంబ్లీలో మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు ప్రస్తుతం పొందుతున్న వేతనం పై అదనంగా మరో రూ॥ 2 వేలను పెంచుతున్నట్లు ప్రకటించారు. కాని ప్రకటించిన వేతనాలను ఇప్పటివరకు అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తునందుకు సమ్మెకు వెళ్తున్నట్లు తెలిపారు. పెండింగ్ వేతనాలు కుడా ఇవ్వడం లేదన్నారు. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి పెట్టి ఆర్థికంగా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదనంగా బడె ్జట్ కెటాయించకుండా కొత్త మెనూ పెట్టడం సాధ్యం కాదన్నారు. సెప్టెంబర్ 28లోపు సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్, జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్‌నర్స య్య, కార్మికుల సంఘం నాయకులు లీలారెడ్డి, గిరిజ, దశరథం, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీష్‌రావు

## బసవేశ్వర ప్రాజెక్టుతో బీడు భూములను తడుపుతాం

### మంత్రి హరీష్‌రావు

**కంగ్టి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** ఉమ్మడి కంగ్టి మండలంలో మంగళవారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు సుడిగాలి పర్యటన చేశారు.నూతనంగా ఎర్పడ్డ తడ్కల్ మండలంలో షాదిఖానాను మంత్రి ప్రారంభించారు. కంగ్టి నుంచి రాష్ట్ర సరిహద్దు వరకు రోడ్డు నిర్మాణానికి ఆయన భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఏడాదికాలంలో బసవేశ్వర ఎత్తిపోతల పథకంతో నియోజకవర్గంలోని బీడు భూములను తడిపి పంటలు పండేలా, రైతులు ఆర్థికంగా స్థిరపడేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. బిఆర్ఎస్ హయాంలోనే వెనుకబడిన వర్గాలకు పథకాలు అందుకున్నారన్నారు. జూటా కాంగ్రెస్ నాయకులు మాటలు నమ్మి ప్రజలు మోసపోకూడదని సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ శరత్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షులు సంగీత వెంకట్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యురాలు కోట లలిత ఆంజనేయులు పాల్గొన్నారు.

## కుటుంబ, మతతత్వ పాలనకు ఓటుతో స్వప్తి పలకాలి

### -ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్


మాట్లాడుతున్న కెఎ పాల్

**మెదక్ అర్బన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** కుటుంబ పాలన, మతతత్వ పాలనకు ఓటుతో స్వస్తి పలకాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ అన్నారు. సోమవారం సాయంత్రం మెదక్ పట్టణంలో ప్రజా శాంతి పార్టీ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నెహ్రూ నుంచి రాహుల్ గాంధీ వరకు కుటుంబ పాలన వల్ల దేశ అభివృద్ధి కుంటుపడిందన్నారు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలనే కొనసాగుతుందన్నారు. రాష్ట్రం విడిపోయాక మిగులు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారన్నారు. కుటుంబ పాలనతో అభివృద్ధి జరగదని, ప్రజాశాంతి పార్టీకి అవకాశం ఇస్తే ప్రజలకు ఉచిత వైద్యం, రైతులకు రైతుబంధు, గిట్టుబాటు ధర, రుణమాఫీ, అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఆర్థికసహాయం, ఉచిత విద్యుత్, మహిళలకు నాలుగు గ్యాస్ సిలిండర్లు అందజేస్తామన్నారు. ఇల్లు లేని పేదలకు ఇండ్లు ఇస్తామని, అర్చకులకు, మౌలానాలకు, క్రైస్తవ పాస్టర్లకు 25 వేల వేతనం, విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్ మెంట్, ఇంటికో ఉద్యోగం, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, అన్ని గ్రామాలకు రోడ్లు, సర్పంచులకు 25 వేల వేతనం అమలు చేస్తామన్నారు. ఆటోడ్రైవర్లకు టాక్స్ రద్దుచేసి రూ. లక్ష ఇస్తామన్నారు. దొరల పాలనకు స్వప్తిపలికి బీసీ, మైనార్టీలకు పెద్దపీట వేస్తామన్నారు.

జడ్‌హెచ్‌బి పి-3: ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌గా ప్రమాణం చేస్తున్న నరోత్తంను అభినందిస్తున్న మంత్రి హరీష్‌రావు

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నరోత్తం బాధ్యతల స్వీకరణ


ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తంను అభినందిస్తున్న మంత్రి హరీష్‌రావు తదితరులు

**జహీరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌గా ఏర్పుల నరోత్తం సోమవారం హైద్రాబాద్‌లో పదవీబాధ్యతలు స్వీకరించారు. హైద్రాబాద్‌లోని తెలుగు సంక్షేమ భవన్‌లో బాధ్యతలు స్వీకరించిన నరోత్తంను రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు, ఎస్సి, ఎస్టీ, బిసి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు భూపాల్‌రెడ్డి, మఠం భిక్షపతి, ఎర్రోళ్ల శ్రీనివాస్, జహీరాబాద్, అందోల్ శాసనసభ్యులు కొనింటి మాణిక్‌రావు, చంటి క్రాంతి కిరణ్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

### మహారాష్ట్ర మాజీ హోంమంత్రి, ఎమ్మెల్యే సాతేజ్ డి పాటిల్

**నర్సాపూర్, సెప్టెంబర్ 19,ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో కర్ణాటక తరహాలో రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మహారాష్ట్ర మాజీ హోంమంత్రి, కొల్హాపూర్ ఎమ్మెల్యే సాతేజ్ డి పాటిల్ అన్నారు. సోమవారం నర్సాపూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తుక్కుగుడా విజయభేరి సభలో పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాల కరపత్రాలను ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కర్ణాటకలో 5 గ్యారంటీ పథకాలు ప్రవేశపెట్టి అధికారంలోకి రావడం జరిగిందన్నారు.అదేతరహాలో రాష్ట్రంలో నూ 6 గ్యారంటీ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ 6 గ్యారంటీ పథకాలే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ ప్రజలకు ఇచ్చి హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బిజెపి బిఆర్ఎస్‌లకు ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలను కార్యకర్తలు గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, నాయకులు ఆంజనేయులుగౌడ్, సోమన్నగారి వరిందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేషం, సుదర్శన్‌గౌడ్,కృష్ణ, మల్లేషం,మాజీ జడ్‌పిటిసీ శ్రీనివాస్‌గుప్త,మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అ1ధ్యక్షులు అశోక్‌గడౌడ్, నాయకులు రాధాకృష్ణాగౌడ్, రిజ్వాన్, అజ్మత్, ఆనంద్, శ్రీశైలంయాదవ్, మల్లేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాల పోస్టర్‌ను విడుదల సాతేజ్ డి పాటిల్, నాయకులు

# ఇచ్చిన మాట తప్పని సిఎం కెసిఆర్

## వైద్య ఆరోగ్య, ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు


మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** ఇచ్చిన మాట తప్పని ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. మంగళవారం పెద్దశంకరంపేట శివారులో నిర్మించిన వంద డబుల్ బెడ్‌రూం ఇళ్లను నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డితోకలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలో 350 మంది గృహ లక్ష్మీ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఇవ్వడంతో పాటు 2 కోట్ల 94 లక్షల రూపాయలతో జాతీయ రహదారి నుంచి కె.వెంకటాపూర్‌కు బీటీ రోడ్డు పనులకు, పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి పాల కేంద్రం వరకు 1 కోటీ 20 లక్షల రూపాయలతో నిర్మించే సీసీరోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం సిఎం కేసీఆర్ రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేశారని, ఆడపిల్లల పెళ్లికి లక్ష ఆర్థిక సహాయం చేస్తున్నారని, రైతులకు 24 గంటల ఉచిత కరెంట్‌తో పాటు రైతుభీమా, రైతుబంధు పథకాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. అదేవిధంగా ఇచ్చన మాట ప్రకారం నారాయణఖేడ్ నియోజకవర్గంలో నిజాంపేట, పర్కల్ నూతన మండలాలను ఏర్పాటు చేశారని తెలిపారు. 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ఏం అభివృద్ధి చేసిందన్నారు. ప్రక్కనే కర్ణాటక రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అక్కడ రూ.600 పెన్షన్ ఇస్తున్నారని, ఇక్కడ అధికారంలోకి వస్తే రూ.4000 పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ నాయకులు చెబితే ప్రజలు నమ్ముతారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి రెండో రాజధానిగా బెంగళూరును చేస్తారని విమర్శించారు.కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు సంతకాలు లేని పోస్టుడేటెడ్ చెక్కులని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా పెద్దశంకరంపేటలోని సబ్ మార్కెట్ యార్డును త్వరలోనే మార్కెట్ యార్డుగా మారుస్తామని హామీ ఇచ్చారు. త్వరలో కాళేశ్వరం జలాలను మండలంలోని ప్రతి ఎకరాకు అందిస్తామన్నారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అహర్నిశలు ప్రజల కోసం పనిచేస్తారని కొనియాడారు. ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని హాట్రిక్ భూపాల్‌రెడ్డిని చేయాలని, మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రమేష్, ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళీ పంతులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు లక్ష్మీరమేష్, పట్టణ సర్పంచి సత్యనారాయణ, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు, ఎంపీటీసీలు వీణ సుభాష్‌గౌడ్, దత్తు,స్వప్నరాజేష్, దామోదర్, నాయకులు విగ్రం వేణుగోపాల్‌గౌడ్, ఆర్ఎన్. సంతోష్ కుమార్,చాకలి నారాయణ, పున్నయ్య, లక్ష్మణ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


ఆరు గ్యారంటీ పథకాల కరపత్రాన్ని విడుదల చేస్తున్న షకీల్ ఆహ్మద్‌ఖాన్

## ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్‌కు అధికారం ఖాయం

### -ఎఐసిసి కార్యదర్శి, బీహార్ సిఎల్పీ నాయకులు డాక్టర్ షకీల్ ఆహ్మద్‌ఖాన్

**జహీరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తుక్కుగూడ సభలో ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలతో రాష్ట్రంలో రానున్న శాసనసభ ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమని ఐసిసి కార్యదర్శి, బీహార్ సిఎల్పీ నాయకులు డాక్టర్ శకీల్ ఆహ్మద్ ఖాన్ అన్నారు. జహీరాబాద్‌లో సోమవారం ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి క్యాంప్ కార్యాలయం టిపిసిసి కార్యదర్శి ఉజ్మ షాకీర్, నియోజకవర్గ ముఖ్య సమన్వయకర్త, మాజీ మంత్రి చంద్రశేఖర్‌తో కలిసి ఆరు గ్యారంటీ కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో కుటుంబంలోని మహిళకు నెలకు రూ. 2500, మహిళలకు ఉచితంగా ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించడం, రూ. 500 వంటగ్యాస్, రైతుభరోసా కింద ఎకరా భూమికి రూ. 15 వేల పెట్టుబడి, వరి క్వింటాలుకు రూ. 500 బోనస్, వ్యవసాయ కూలీలకు రూ. 15వేలు, గృహజ్యోతి పథకంలో గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ పథకంలో ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు, యువ వికాస పథకంలో విద్యార్థులకు 5 లక్షలతో విద్య భరోసా కార్డు చేయుత పెన్షన్ కింద ఆసరా పెన్షన్ రూ. 4000వేల పెంపును ప్రభుత్వం ఏర్పడ్డ తొలి కేబినెట్ ప్రమాణ స్వీకారం చేసిన తొలిరోజేను చేసిన హామీలను అమలు చేస్తామన్నారు. తెలంగాణకు పక్కను ఉన్న కర్ణాటకతో పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రాంతాల్లో అమలు చేస్తున్న పథకాలను తెలంగాణలో సైతం అమలు చేయనున్నట్లు వివరించారు. గతంలో సోనియా గాంధీ కరీంనగర్‌లో జరిగిన సమావేశంలో చేసిన హామి మేరకు తెలంగాణను ప్రకటించారో ఇప్పుడు సైతం చేసిన హామీలను తొలి రోజునే అమలు చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపికి, బిఆర్ఎస్‌కు తగు గుణపాఠం చెప్పాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు ఎన్ గిరిధర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డ, పట్టణ అధ్యక్షులు ఖండెం నర్సింలు, టిపిసిసి కార్యదర్శి బుల్లి కిషన్, నాయకులు ఎంజి రాములు, ఎండి ఖాజామియా, భాస్కర్‌రెడ్డి, ఎండి ఖాజా మియా తదితరులు పాల్గొన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

**న్యాల్‌కల్, సెప్టెంబరు 19,ప్రభాతవార్త:** ఈనెల 21వ తేదీన ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావే శాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటలకు న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించి పూర్తి వివరాలతో సమావేశానికి విధిగా హాజరు కావాలని సూచించారు. మండల సభ్యులు సమావేశానికి హాజరై గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

## బిఆర్ఎస్ హయాంలోనే నారాయణఖేడ్ అభివృద్ధి

### -ఆర్థిక మంత్రి హరీష్‌రావు

**నారాయణఖేడ్/మనూర్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ నియోజకవర్గం బిఆర్ఎస్ హయాంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని మంత్రి హరీష్‌రావు అన్నారు. మంగళవారం నారాయణఖేడ్‌లో హెచ్ఆర్ రైమన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షీదీముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానిక మంత్రి హరీష్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై లబ్దిదారులకు చెక్కులు పంపిణి చేశారు. కుల సంఘాలకు భూమి పట్టాలను మంత్రి హరీష్‌రావు అందచేశారు. ఈ సందర్బంగా మంత్రి తన్నీరు హరీష్‌రావు మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో నియోజకవర్గం అభివృద్దికి ఆమడ దూరంలో ఉండేదని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలను ఓటు బ్యాంకుగానే నాయకులు వాడుకున్నారని విమర్శించారు. విద్య, వైద్యం, రవాణ, మార్కెట్, తాగునీరు రంగాల్లో నియోజకవర్గం పరుగులు పెడుతోందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ శరత్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రూబిన నజీబ్, ఎంపిపి అధ్యక్షులు చందిభాయ్, కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, నరసింహారెడ్డి, రాజురాథోడ్, ఆర్‌డిఓ వెంకటేష్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

# పండుగ పూట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఘర్షణ

## నేతలను సముదాయించిన సీనియర్ కాంగ్రెస్ నేతలు


హుస్నాబాద్‌లో ఘర్షణపడుతున్న కాంగ్రెస్ నాయకులు

**హుస్నాబాద్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త** పట్టణంలో కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన ఆరు పథకాలకు సంబంధించి సమావేశం సిడబ్ల్యుసి ఇంచార్జి సభ్యులు మోహన్‌ప్రకాష్ నిర్వహించగా ఇద్దరు ఆశావహ అభ్యర్థులు సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తాకు చేరుకుని డిజె సౌండ్‌తో పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తూ ప్రచారం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ వర్కింగ్ సభ్యులు మోహన్ ప్రకాష్ తోపాటు హుస్నాబాద్ టికెట్‌కోసం ఆశావహ అభ్యర్థులైన మాజీ పార్లమెంట్‌సభ్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిల సమక్షంలోనే ఈ సంఘటన జరగడం గమనార్హం. వీరిసమక్షంలోనే కాంగ్రెస్‌పార్టీ ద్వితీయ శ్రేణినాయకులు బాహీబాహీ తలపడి కొట్టుకున్నారు. ఇదంతా పాతకాపులైన కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నేతల మధ్య ఈ వీధి పోరాటం జరిగి హైకమాండ్‌కు తలనొప్పిగా మారే పరిస్థితులు తెచ్చి పెట్టాయి. వివరాలు ఇలా ఉన్నాయి. హుస్నాబాద్ పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తాలో డిజె సౌండ్‌ను అనుసరిస్తూ పొన్నం ప్రభాకర్‌గౌడ్ వాహనంతోపాటు ప్రవీణ్‌రెడ్డి వాహనం సమానంగా ప్రదర్శనలో ముందుండాలని కార్యకర్తలు గొడవకు దిగడంతో వివాదం రెచ్చిపోయి తన్నుకునే పరిస్థితి మొదలైంది. ఈ ఘర్షణ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ కొట్లాటలో సీనియర్ ఎస్‌సిసెల్ నాయకులు వెన్న రాజుకు తీవ్ర గాయాలయ్యాయి. ఇదంతా ఎందకంటే హైదరాబాద్‌లోని తుక్కుగూడ సమావేశంలో పార్టీ అధిష్టానం ప్రకటించిన సిక్స్ గ్యారెంటీ స్కీంలైన గృహజ్యోతి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, యువ వికాసం, మహాలక్ష్మి, ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిర్ణయించుకున్న కార్యక్రమంలో ఈఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమం కోసం డిజె సౌండ్‌లతో ఏర్పాటు చేసుకుని వారి వాహనాలను పట్టణంలో తిప్పుతూ ప్రచారం చేయాలని కార్య క్రమాన్ని రూపొందించుకోగా ఇది కాస్త బెడిసి కొట్టింది. ఈ ప్రచారం సందర్భంగా ఇరువురునేత వాహనాలను సమంగా తీసుకువెళ్లాలని ప్రవీణ్‌రెడ్డి కార్యకర్తలు పట్టుబట్టినట్లు సమాచారం. దీంతో వాహనాలను తీసుకెళ్లే క్రమంలో మా వాహనమంటే మాదంటూ ఇద్దరూ ఆశావహనేతల కార్యకర్తలు గొడవకు దిగారు. దీంతో ఈ గొడవ కాస్త చిలికి చిలికి గాలివానలా తయారైంది. ఈ ఘనటలో సీనియర్ కార్యకర్తకు గాయాలవడంతో అతను పోలీస్ ఠాణా మెట్లు ఎక్కేందుకు సిద్ధపడగా హుస్నాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సద్దుమణిగేందుకు ప్రయత్నాలను చేసి సయోధ్య కుదిర్చినట్లు సమాచారం. ఈ వివాదం కాస్త రాజధానిలోని అధిష్టానం దృష్టికివెళ్ళినట్లు సమాచారం. హుస్నాబాద్‌లో జరిగిన ఈ వివాదం తమపార్టీ అంతర్గత సమస్య అని దీన్ని రాద్ధాతం చేసి అధిష్టానం వరకు తీసుకెళ్లి ఈ పంచాయితీ ముదరకుండా ఇక్కడే సద్దుమణిగేలా చూసుకుంటామని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ ఘటన దరమిలా హుస్నాబాద్ ఆశవహ అభ్యర్థులైన పొన్నం ప్రబాకర్‌గౌడ్, హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు అల్గరెడ్డి ప్రవీణ్‌రెడ్డిల పోరు నేపథ్యంలో ఈ ఇరువురు అభ్యర్థులు ఎవరికి టికెట్ దక్కినా మరో అభ్యర్థి పార్టీ అభ్యర్థి విజయానికి మనస్ఫూర్తి గా ఇరువురు నేతలు పాటుపడతారా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో అధిష్టానం తేల్చాలి...**

అంతర్గత ప్రజాస్వామున్న కాంగ్రెస్ పార్టీలో వీధుల్లో గొడవలు తీవ్రమవకముందే అధిష్టానం హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనేది తేల్చాలని మాజీ శానసభ్యులు అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి వర్గం అధిష్టానాన్ని కోరుతోంది. మితిమీరిన ప్రజాస్వామ్య పోకడలతో కాంగ్రెస్ పార్టీ పరువు బజారులో పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ ఇక్కడి అభ్యర్థిని తేల్చాలని ఒక దశలో డిమాండ్ చేస్తున్నారు. ఇలా బజారులో గొడవలకు దిగితే ఇది ఇతర పార్టీలకు అలుసుగా మారుతూ కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగిస్తుందని కాంగ్రెస్ నాయకులు అంచనావేస్తున్నారు. జరుగుతున్న పరిణామాలను బేరీజు వేసుకుని తొందర్లోనే అభ్యర్థిని ప్రకటిస్తే సమంజసంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.


మాట్లాడుతున్న గూడ పద్మ

## ఎన్ఎఫ్ఐడబ్ల్యూ పోరాట ఫలితమే మహిళా రిజర్వేషన్

### -భారత జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పద్మ

**హుస్నాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** ఎన్ఎఫ్ఐడబ్ల్యూ పోరాట ఫలితమే మహిళా రిజర్వేషన్ బిల్లు అని భారత జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గూడ పద్మ అన్నారు.మంగళవారం రోజున పట్టణ కేంద్రంలో అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పద్మ మాట్లాడుతూ మాజీ పార్లమెంట్ సభ్యురాలు గీతా ముఖర్జీ 1996 సెప్టెంబరు 12న పార్లమెంట్‌లో ఈ బిల్లు ప్రవేశ పెట్టగా అప్పటి నుండి ఇప్పటివరకు ఎంతో మంది మహిళలు దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తం చేయడం మహిళా బిల్లు ప్రవేశ పెట్టాలని కోర్టు సైతం చెప్పడంతో మోడీ ప్రభుత్వం దిగివచ్చి బిల్లుకు ఆమోద ముద్ర వేశారన్నారు. ఈబిల్లు విజయం పూర్తిగా గీతా ముఖర్జీకే దక్కుతోందన్నారు.ఈ సందర్బంగా వారు గీతా ముఖర్జీకి త్రేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యులు స్వప్న, అనసూయ, నిర్మల, పొన్నాల స్వప్న, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పీఠాధిపతులకు విగ్రహావిష్కరణకు సిఎం ఆహ్వానం

**ఝరాసంగం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** ఈనెల 21వ తేదీన మధ్య ప్రదేశ్‌లోని ఓంకారేశ్వర్‌లో 108 అడుగుల ఎత్తుగల ఆది శంకరాచార్యుల లోహ విగ్రహావిష్కరణకు మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు వైరాగ్యశిఖామణి అవదూతగిరి మహారాజ్(అప్పగారు), డాక్టర్ మహంత సిద్దేశ్వరాందగిరి మహారాజ్‌కు మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్ సింగ్‌చౌహాన్ ఆహ్వానపత్రాన్ని పంపినట్లు ఆశ్రమబాధ్యులు పేర్కొన్నారు.

## అనుమతి లేని దుకాణాలపై మున్సిపల్ నిఘా...!

**హుస్నాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** మున్సిపాలిటీ అనుమతి లేకుండా నడుపుతున్న దుఖానాలపై మున్సిపల్ శాఖ నిఘా పెట్టింది.ఈ నేపథ్యంలో మంగళవారం మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ జాలిగం శంకర్ ఆధ్వర్యంలో వార్డు ఆఫీసర్లతో కలసి పట్టణంలోని వ్యాపార, వాణిజ్య సంస్థలను సందర్శించి వ్యాపార సంస్థలకు సంబందించిన ధృవ పత్రాలను పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న సంస్థల యాజమాన్యం వెంటనే అనుమతులు తీసుకోవాలని లేనిపక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా ఇదివరకు అనుమతి తీసుకుని రెన్యూవల్ చేసుకోని వారు వెంటనే లైసెన్సులను పునుద్దరణ చేసుకుని మున్సిపల్ శాఖకు సహకరించాలన్నారు.

## వైఎస్ఆర్‌టిపి అధ్యక్షుడిపై హత్యాయత్నం

**పాపన్నపేట, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాతను దర్శించుకుని తిరిగు పయనమైన వైఎస్ఆర్‌టిపి యువత విభాగం అధ్యక్షులు వనపత్తి రోహిత్ (45)పై ఆదివారం రాత్రికి హత్యాయత్నం జరిగింది. రోహిత్ కథనం ప్రకారం... ఈ నెల 17న వనదుర్గమ్మను దర్శించుకుని టిఎస్ 15ఈ హెచ్ 6606 కారులో మెదక్ పట్టణానికి రాత్రి 7 గంటల ప్రాంతంలో వెళుతున్న క్రమంలో ఎల్లమ్మ ఎల్లాపూర్ మూలమలుపు వద్ద కారును గుర్తు తెలియని వ్యక్తులు కర్రలతో దాడి చేసి గాయపర్చారన్నారు. దుండగులను నుంచి తప్పించుకుని మెదక్ ఏరియా ఆసుపత్రికి చేరుకుని చికిత్స అందుకున్నట్లు పేర్కొన్నారు. సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు.

## ప్రజలకు అందుబాటులో ఉండే వారికే టికెట్ కేటాయించాలి

### సీడబ్ల్యుసి సభ్యులు కొప్పుల రాజుకు విన్నపం


కొప్పుల రాజు, దామోదర రాజనరిసింహను మెమోంటోతో సత్కరిస్తున్న ఎస్ఎస్‌యుఐ నాయకులు రాజు

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** అందోల్ నియోజకవర్గం రేగోడ్ మండలంలో పర్యటించిన సీడబ్ల్యుసి సభ్యులు కొప్పుల రాజు, మాజీ డిప్యూటీ సిఎం దామోదర రాజనరసింహను ఎన్ఎస్‌యుఐ కో-ఆర్డినేటర్ దాసరి రాజు మెమోంటో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కొప్పుల రాజుకు సిద్దిపేట నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను వివరించినట్లు దాసరి రాజు తెలిపారు. సిద్దిపేటలో పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకునికే టికెట్ కేటాయించాలని కోరినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సీడబ్ల్యుసీ సభ్యులు కొప్పులు రాజు సూచించారని తెలిపారు. పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి అధిష్ఠానం గుర్తిస్తుందని తెలిపినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ అసెంబ్లీ అధ్యక్షులు రాకేష్ యాదవ్, సంతోష్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### -మహారాష్ట్ర పిసిసి అధ్యక్షుడు భాయ్ జగదాబ్

**ములుగు, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో కెసిఆర్ కుటుంబ పాలనకు చరమగీతం తప్పదని, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మహారాష్ట్ర పిసిసి అధ్యక్షుడు భాయ్ జగదాబ్ పేర్కొన్నారు. ములుగు మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పేద ప్రజల సంక్షేమం కోసం ఆనాడు ఇందిరమ్మ, రాజీవ్‌గాంధీ పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించారన్నారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీలేదన్నారు. రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కెసిఆర్ దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని నమ్మించి మోసం చేశారని, సిఎం పదవిలో కూర్చొని లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. పేదల కోసం పనిచేసే కాంగ్రెస్‌పార్టీని ప్రజలు గెలిపించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలుచేసే ఆరు పథకాలను అర్హులందరికీ అందిస్తామన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్త,నాయకులు రాజుయాదవ్, కరుణాకర్‌గౌడ్, నయీమొద్దీన్, స్థానిక సర్పంచ్ మల్లేశ్‌యాదవ్, మాజీ సర్పంచ్ వెంకటేష్‌గౌడ్, సీనియర్ నాయకులు నర్సింహ్మారెడ్డి, వర్గల్ మాజీ ఎంపిపి మోహన్, సీతారాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


నర్సాపూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న భాయ్ జగదాబ్


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి

## చేర్యాలలో పోషణ అభియాన్, పోషణమాసం వేడుకలు

**చేర్యాల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పోషణ అభియాన్, పోషణమాసం వేడుకలను మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి, సీడీపిఓ శారధ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్‌మెంట్ వారు పాల్గొని బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం పోషణ అభియాన్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కేజీబీవీహెడ్ మాస్టర్ కృష్ణవేణి, ఐసిడిఎస్ నాగరాణి, రేణుక, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్ ఏఎన్ఎం విజయ పాల్గొన్నారు.

## బిజెఆర్ చౌరస్తాలో అంగన్‌వాడీల రాస్తారోకో

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**


రాస్తారోకో చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

అంగన్‌వాడీ టీచర్ల, ఆయాల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బిజెఆర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీల ఆయాల సమస్యలుపరిష్కరించాలని ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించిన ఫలితం శూన్యమన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం టీచర్ అనే తోక తలిగించి వెట్టిచాకిరీ చేయించుకుంటుందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతం ఇవ్వాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. అంగన్‌వాటీ టీచర్లకు కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న టీఏ, డీఏలు చెల్లించాల న్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పద్మ, నాయకులు కళావతి,లక్ష్మీ, శారద, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## మానవీయ విలువలపై చాగంటి కోటేశ్వరావు ప్రవచనాలు

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**


పోస్టర్‌ను అవిష్కరిస్తున్న దృశ్యం

మానవీయ విలువలు అంశంపై చాగంటి కోటేశ్వరావు తన ప్రవచనాలను అక్టోబర్ 1,2వ తేదీలలో సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వినిపంచనున్నట్లు సిద్దిపేట ఉత్సవ కమిటీ నిర్వాహక అధ్యక్షులు నందిని శ్రీనివాస్ తెలిపారు. చాగంటి ప్రవచనాల పోస్టర్‌ను సిద్దిపేట ఉత్సవ కమిటీ రామరాజు ట్రస్టు భవనంలో మంగళవారం పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా గంప శ్రీనివాస్, కృష్ణమాచార్యులతో కలిసి నందిని శ్రీనివాస్ మాట్లాడారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు సిద్దిపేటను అన్ని రంగాలలో రాష్ట్రంలో ముందుకు తీసుకుపోతున్నారని తెలిపారు. అందులో భాగంగానే అధ్యాత్మిక రంగంలో సైతం ముందు ఉంచాలని మానవీయ విలువలను సమాజానికి అందించాలనే ఉద్దేశ్యంతో చాగంటి కోటేశ్వరరావును ఒప్పించి మూడు రోజుల పాటు ప్రవచనాలను మంత్రి ఇప్పిస్తున్నారని తెలిపారు. నేటీ సమాజ ంలో టెక్నాలజీపై అధారపడి జీవిస్తున్న యువతకు, హైటెక్ యుగంలో మానవీయ విలువలను తెలుపాలన్న ఉద్దేశ్యంతో మూడు రోజులపాటు ప్రవచనాలను ఇప్పిస్తున్నారని తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం 6.30 నుంచి8.30 వరకు చాగంటి వారి ప్రవచనాలు ఉంటాయన్నారు. నాలుగు గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రసాదంతో పాటు అల్పాహారం ఉంటుందన్నారు. సుమారు 20 వేల మంది ప్రవచనాలను వినడానికి వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో కొర్విపాడ లక్ష్మణ్, మధుసూదన్, అంజయ్య, శ్రీకాంత్, పొశెట్టి శ్రీకాంత్, అనిల్, శ్రీనివాస్, రాజు, రమేష్, శరభయ్య, అయిత నాగరాజు, శ్రీనివాస్, రాములు, వీరేశం పాల్గొన్నారు.

## పర్శ రాములు కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిపి

**మర్కుక్, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన పాదుల్ల పర్శరాములు(30) ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు ఎంపిపి పాండుగౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతో పాటు నాయకులు కరుణాకర్, మేకల శ్రీనివాస్, వార్డు సభ్యులు గణేష్, చెక్కలి నర్సింలు, రమేష్ తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

**దుబ్బాక, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని మహిళ సంక్షేమ కార్యాలయం వద్ద గత ఎనిమిది రోజులుగా జరుగుతున్న అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెలో మంగళవారం తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ సంఘీభావం తెలిపి వారికి మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కత్తి కార్తిక మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు మనకు సేవ చేసే బటులని వారికి ఎల్లవేళలా ప్రభుత్వం అడ్డగా ఉండాలన్నారు. వాళ్ళు అడుగుతున్న డిమాండ్స్‌లో వాస్తవం ఉంది. కాబటి వారి కష్టాన్ని ప్రభుత్వం కచ్చితంగా వారిని భాగస్వామ్యం తీసుకొని వారికి మంచి మెరుగైన విధివిధానాలతో కూడిన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అలాగే అంగన్వాడీలో ఉన్న టెంపర్వరీ ఉద్యోగులను తక్షణమే పర్మిం‌నేట్ చేయాలి అని కోరారు. వారికి కనీస వేతనం రూ. 26000 కచ్చితంగా చెల్లించాలి అని అన్నారు. పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ్య భద్రత కల్పించాలి అని కోరారు. ప్రతి అంగన్వాడీ వర్కర్ కు ప్రభుత్వ బీమా 5 లక్షలు అందజేయడం తప్పసరి అని అన్నారు. వారి డిమాండ్స్‌ను ప్రభుత్వం వేంటనే స్వందించాలని తెలియాజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రతి మహిళకు .500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ప్రతి నెల 2500 రూపాయలు వస్తాయని, అలాగే మన తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ విజయభేరి సభలో చెప్పిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను అమల్లోకి తెస్తామని వారు తెలియజేశారు. ఆ తరువాత అధిష్ఠానంతో అంగన్వాడీ వర్కర్ల గురించి కూడా చర్చించి వారికి ఉపయోగపడేలాగా మేనిఫెస్టో ఉండేలా నా వంతు కృషి చేస్తానని అంగన్వాడీ వర్కర్లుకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజి ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నల్, శ్రీనివాసరావు, మంచాల మల్లేశం, ఎల్లం, ఐరేని సాయితేజ గౌడ్, పాల్గొన్నారు.


ఎనిమిది రోజులుగా జరుగుతున్న అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె

# పట్టాలు ఇచ్చారు సరే.. మా ఇళ్లు ఏవి సార్లు

**హుస్నాబాద్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**

హుస్నాబాద్ డబుల్ బెడ్‌రూంల వ్యవహారం రోజు రోజుకు వేడెక్కుతోంది. కొద్ది నెలల క్రితం హుస్నాబాద్‌లో నిర్మించిన డబుల్‌బెడ్‌రూంల పట్టాలను లక్కీ డ్రా నిర్వహించి మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా కొంతమందికి అందించగా మరి కొంత మందికి ఇవ్వకపోవడంతో తమకు వెంటనే పట్టాలతోపాటు ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టిన నేపథ్యంలో రెండు రోజుల్లోనే అర్హులందరికి పట్టాలను ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఇదిలాఉండగా మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వైఎస్ఆర్ సిపి నాయకులు అయిలేని మల్లిఖార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు వెంటనే ఇళ్లను కేటాయించాలని వారికి ఇచ్చిన ఇండ్ల పట్టాలు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ రవిందర్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చాట్లో తౌడు


తహసీల్దార్ రవిందర్‌రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న లబ్దిదారులు

పోసి కుక్కల కొట్లాట పెట్టేవిదంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. లబ్దిదారులైన తమకు పట్టాలు అందించిన ప్రభుత్వం ఇండ్లను కేటాయించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని, ఇండ్లు మంజూరైనప్పటికి తాము బయట ఇండ్లలో ఉంటూ కిరాయి కట్టలేక సతమతమౌతున్నామన్నారు. తమకు ఇండ్లు మంజూరయ్యాయనే నెపంతో తాము కిరాయికి ఉన్న యజమానులు ఎప్పడు కాళీ చేస్తారని ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి రెండు, మూడు రోజుల్లో కేటాయించిన ఇండ్లను అప్పగించకుంటే తామె వెళ్లి ఇండ్లను ఆక్రమిస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై స్పందించిన తహసీల్దార్ రవీందర్‌రెడ్డి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి రెండు మూడు రోజుల్లో లబ్దిదారులకు ఇండ్లను కేటాయిస్తామని నచ్చజెప్పి పంపించారు.


విరాళం అందజేస్తున్న ఏఎంసి వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి

## చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు రూ.80 వేల విరాళం

**ములుగు, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త):** ములుగు మండల పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ మామిడ్యాలలో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటు కోసం రజక సంఘం సభ్యులు మంగళవారం ఏఎంసి వైస్ చైర్మన్ కోడూరు భూపాల్‌రెడ్డిని కలువగా రూ.80వేల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకోవడం చాలా మంచి విషయమని, ఈ సందర్భంగా రజక సంఘం సభ్యులను అభినందించారు. ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు విరాళం అందజేసిన ఏఎంసి వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డికి రజక సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమ కేసులకు భయపడేది లేదు

### మైనంపల్లి రోహిత్

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 19,ప్రభాతవార్త:** మైనంపల్లి స్వచ్ఛంద సంస్థ సభ్యులపై అక్రమ కేసులు పెట్టిన భయపడేది లేదని, అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరని ఆ సంస్థ చైర్మన్ మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. ఇటీవల అంబాజీపేటకు చెందిన డోకి లక్ష్మీ మృతి చెందగా, ఆమె మృతికి కారణం పట్టణ సర్పంచి రాజిరెడ్డి అని అతనిపై కేసు పెట్టిన విషయం తెలిసిందే. ఈ మేరకు మంగళవారం మైనంల్లి రోహిత్‌రావు సర్పంచి కుటుంబసభ్యులతో మాట్లాడారు. అలాగే ఇటీవల చిన్నశంకరం పేటకు చెందిన కుమ్మరి శంకర్ అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందిన బాధిత కుటుంబసభ్యులకు రూ.5వేల రుపాయల ఆర్థిక సహాయం అందించి, కుమార్తె పేరున 25వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఇవ్వాలని సభ్యులకు సూచించారు.

## వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**ధారూర్ సెప్టెంబర్19,ప్రభాతవార్త :** వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరగడానికి అన్ని మతాల ప్రజలు సహకరించాలని ధారూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ ,ఎస్ఐ సంతోష్ కుమార్ కోరారు. మంగళవారం ధా రూర్ పోలీస్ స్టేషన్‌లో వినాయక నిమజ్జనం సందర్భంగా శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గణేష్ మండపాల ఏర్పాటు ఉత్సవాల నిర్వహ ణకు పోలీస్ స్టేషన్‌లో అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ప్రజలకు సూచించారు. వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలను నమోదు చేసి పోలీసు స్టేషన్‌లలో అందజేయాలని తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలలో నిబంధనలు పాటించాలని కోరారు. నిమజ్జ నం ఊరేగింపులో డిజేలకు అనుమతులు లేదని అందుకు ప్రజ లు సహకరించాలని అన్నారు. అపరిచిత వ్యక్తులు మండపాల వద్ద కనిపిసేనత వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే 8712670033 నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. సమావేశంలో ధారూర్ సర్పంచ్ చంద్రమౌళి, యాత్రగౌడ్, అంజయ్య, కావలి అంజయ్య, బాబా ఖాన్, యాకూబ్, లక్ష్మయ్య, హాఫీజ్, ఖుదత్ అలీ, వివిధ గ్రా మ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : సిఐటియు

**తాండూరు టౌన్ సెప్టెంబర్19,ప్రభాతవార్త :** అంగన్‌వాడీ టిచర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐ టియు నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం తాండూరు పట్టణంలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు సిఐటియు నాయ కులు మద్దతు తెలిపారు. మండల కార్యాలయం నుండి మంత్రి మహేందర్ రెడ్డి ఇంటి వరకు ర్యాలీ ,ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని వారికి కనీస వేతనం అందజేసి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్ వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తాండూరు ప్రాజెక్టు అధ్యక్షుడు బేబి కార్యదర్శి సుధారాణి, ఉపాధ్యక్షులు జయంతి రాజేశ్వరి సుజాత, శశికళ శోభ రాధా మనిమాల సరస్వతి రమా దేవి లలితా భాగ్యలక్ష్మి, అంజమ్మ, సహకార్యదర్శులు హారతి చంద్రకళ, మారుతమ్మ, సంధ్య రాణి సవిత పద్మ, వసంత వాణి, అంజమ్మ అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ నర్సమ్మ, సంధ్యా భారతి, పాల్గొన్నారు.

## కొడిపల్లిలో ఘనంగా గణనాథునికి పూజలు

**కౌడిపల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** యావత్తు హిందూ దేశం మొత్తం ఎంతో సంబురంగా జరుపుకోనే పండుగల్లో పెద్దగా చెప్పుతగ్గ పండుగ గణపతి పండుగ ఉత్సవాలను సోమ వారం నాడు కౌడిపల్లిలో వినాయక చవితిని పురష్కరించుకోని ఘనంగా గణనాథునికి పూజలు నిర్వహించి, పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఉదయం నుండి యువకులు బస్తాలను చేత పట్టి అటవీ ప్రాంతంలో నుండి తుమ్మి ఆకు, చింతకాయలు (ఓమన్‌కాయలు) పాసంఆక్కులు, వినాయకునికి పూజకు కావాల్సిన పూవులు, గరుక తదితర వాటిని సేకరించి తీసుకొచ్చారు. మట్టి వినాయకులు, మార్కెట్‌ల్లో లభించే భారీ, చిన్న, అతిచిన్న, పెద్ద సైజ్ వినాయక విగ్రహాలను యువకులు భారీ బ్యాండ్ మేళాతాలతో ఊరేగించి, తీసుకొచ్చి, వారు తయారు చేసిన వినాయక మండపాలలో వేద మంత్రాల నడుమ ఏర్పాటు చేసి, వినాయక నవరాత్రులు ప్రారంభించారు. ప్రతి ఇళ్లలో ఉదయానే ఇంటిముందు కల్యాపు చల్లి, రంగురంగు ముగ్గులతో అలంకరించి, ఇంట్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన చోట వినాయక ప్రతిమలను పెట్టి విఘ్నాలు తొలగించి, అన్ని విజయాలు రావాలని విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వినాయకుడికి ప్రత్యేకంగా తయారు చేసిన పాయాసంను నైవేద్యంగా పెట్టి పూజలు చేయడం ఆనవాయితీగా మారిపోయింది. కౌడిపల్లి మండల వ్యాప్తంగా పూర వీదులలో వినాయక మండపాలను ఏర్పాటు చేసి, వినాయక ప్రతిమలను పెట్టి వినాయక నవరాత్రులను అత్యాంత్యై వైభవంగా ప్రారంభించారు. స్త్రీలు, పురుషులు, చిన్న, పెద్ద ,కులమత భేదాభిప్రాయాలకు చోటీవ్వకుండా అందరూ వినాయకుడికి ఎంతో భక్తి శ్రద్దలతో పూజలు చేయ సాగారు. గ్రామాల్లో గణేశ్ మండపాలతో రంగురంగు విద్యుత్తు దీపాలు వెల్గుతుంటే పెద్ద పండుగ వాతావరణం ఏర్పాడింది. ప్రతి యేట వినాయక చవితికి వచ్చే వినాయక పండుగ వచ్చిందంటే చాలు యువతలో ఏక్కడలేనంత ఆనందం వచ్చి, ఆనంతంగా మారిపోతుంది. మండపాలను విన్నూత పద్దతిలో అత్యంత వైభవంగా ఏర్పాటు చేసి, వినాయక ప్రతిమలను ఏర్పాటు చేయడంతోపాటు రాత్రులందు భజన, భక్తి పాటలతో మారిమ్రోగిపోతుంటాయి. కాగా గణేశ్ మండపాల వద్ద ఏలాంటి ఆవాంచనీయత సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై గ్రామ పోలీసీ అధికారులతో గస్తీని గట్టిగా ఏర్పాటు చేసి, ఎప్పటి కప్పుడు సమాచారాలను సేకరించి, ఏలాంటి ప్రమాదాలు జరుగకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు.

## బిఆర్ఎస్ బలోపేతానికి కలిసికట్టుగా కృషిచేద్దాం

**పెద్దేముల్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కలిసి కట్టుగా కృషిచెద్దామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డివై నర్సిములు పిలుపునిచ్చారు. ఇటివల నూతన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన డివై నర్సిములును మంగళవారం మండల బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డివై నర్సిములు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ ఘన విజయం సాధించడం ఖాయమని, అందుకు కార్యకర్తలు కలిసి కట్టుగా కృషి చేయాలని అన్నారు. సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసెకెళ్ళె బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని గుర్తుచేశారు. సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. బిఆర్ఎస్ నుంచి అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చిన వారిని గెలిపించే భాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు. బిఆర్ ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన శక్తివంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. డివై నర్సిములును సన్మానించిన వారిలో డిఎల్‌డిఏ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటి మాజీ వైస్‌చైర్మెన్ జితేందర్‌రెడ్డి, రెగొండి, కొం డాపూర్, కందనెల్లి సర్పంచ్‌లు హైదర్, చంద్రప్ప, మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రాంచంద్రయ్య, ఇందూరు ప్రకాష్, సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, అంజిల్‌రెడ్డి, నారాయన్‌గౌడ్, సంజీవరెడ్డి, రాధక్రిష్ణరెడ్డి, తట్టెపల్లి పీఏసిఎస్ వైస్ చైర్మెన్ అంజయ్య తదితరులు ఉన్నారు.

## పారదర్శకంగా ఓటరు జాబితా తయారు చేయాలి

**వికారాబాద్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పన జరగాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఫామ్ 6,7,8 ల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ఆర్డీవో లు, తహసీల్దారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని కళాశాలల్లో 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు అందరిని వందకు వంద శాతం ఓటరుగా నమోదు చేయించాలని ఆదేశించారు. ఈరోజు నుండి ఆన్ లైన్ ద్వారా మాత్రమే నమోదుచేసుకోవచ్చని సూచించారు. ఓటరు జాబితా నుండి చనిపోయిన, డూప్లి కేట్ ఓటర్లను తొలగించాలని అన్నారు. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు అన్నిం టిని ఈనెల 25వరకు పరిష్కరించాలని, జిల్లాకు కొత్తగా మంజూరైన వైద్యకళాశాలలో 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులను గుర్తించి ఆన్ లైన్ ద్వారా ఓటరుగా నమోదు చేయాలన్నారు. ఓటరు జాబితాలో 90 సంవత్సరాలు ఆపైన వయసుగల వారిని క్షేత్రస్థాయిలో ఒకసారి పరిశీలించుకోని పక్కాగా ఓటరు జాబితాను రూపొందించాలన్నారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

**మర్కుక్, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త):** గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని ఎంపిపి పాండుగౌడ్ తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీహాల్ భవనంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి పాండుగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వారి నివేదికలను సభలో చదివి వినిపించారు. పంచాయతీరాజ్ శాఖ ఏఈ సమస్యల పరిష్కారానికై ప్రజాప్రతినిధులు ఫోన్ చేస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెప్తున్నారని, ఆ శాఖకు సంబంధించి పనుల పట్ల సమాచారం ఇవ్వడంలేదని పలువురు ప్రజాప్రతినిధులు సభలో పిఆర్ ఏఈపై అసహనం వ్యక్తం చేశారు. చేబర్తి గ్రామ సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ 2015 సంవత్సరంలో ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ నేటి వరకు పనులు ప్రారంభించకపోవడం అధికారుల సమన్వయ లోపమని, వెంటనే ఫంక్షన్‌హాల్ పనులను ప్రారంభించాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. చేబర్తిలో భూములు, చెరువు, కుంటలకు సంబంధించి నక్ష లేకపోవడం బాధాకరమని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని చెరువు కుంటలను సర్వేచేసి గ్రామానికి ఒక నక్ష తయారుచేయించి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. మండలంలో ఎలాంటి లైంగిక వేధింపులకు గురైనా, బాల్య వివాహాలు, అనాథ బాలబాలికలు ఎవరైనా ఉన్నట్లయితే బాలల సంరక్షణ విభాగానికి సమాచారం ఇచ్చినట్లయితే వారికి మేము అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని ఆ శాఖకు సంబంధించిన అధికారి రాజు సభలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి పాండుగౌడ్ మాట్లాడుతూ మండలంలో ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మర్కుక్ మండలానికి చెందిన వ్యక్తిగా అధికారులు దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని కోరారు. మండలానికి కోట్ల నిధులు కేటాయించి జిల్లాకే ఆదర్శంగా మర్కుక్ మండలం నిలిచిందని, ఇది దృష్టిలో ఉంచుకొని అధికారులు పనిచేయాలని సూచించారు. మండలంలోని 16 గ్రామాలకు గానూ 11 గ్రామపంచాయతీలకు గడా నిధుల నుండి మౌలిక వసతుల కోసం నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్‌రావు, ఎంపిడిఓ ప్రవీణ్, ఎంపిఓ లింగం, ఏఓ నాగేందర్‌రెడ్డి, ఎంఈఓ ఉదయభాస్కర్‌రెడ్డి, మిషన్ భగీరథ ఏఈ తిరుమల్‌రెడ్డి, మండల సూపరింటెండెంట్ ప్రభాకర్, ఏపిఎం కిరణ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, ఎంపిటిసిలు నరేందర్, ధనలక్ష్మి, బాల్‌లక్ష్మి, కో-ఆప్షన్ సభ్యులు సాహెర నరేష్, సర్పంచ్‌లు నర్సింలు, ప్రవీణ్, అశోక్, భాగ్యలక్ష్మి, గాయత్రి, మంజుల, ప్రసన్న, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి పాండుగౌడ్


మాట్లాడుతున్న ఎంపిపి పాండుగౌడ్

## చేర్యాల డివిజన్ అయ్యేవరకు పోరాటం చేస్తాం

**చేర్యాల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించేవరకు పోరాటం చేస్తామని లైట్ మోటార్స్, డైవర్స్, ఓనర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎండి.మాలిక్ తెలిపారు. సోమవారం చేర్యాల డివిజన్ సాధనకై పాత బస్టాండ్ వద్ద చేస్తున్న దీక్షలు 8వ రోజుకు చేరుకోగా ఈ దీక్షలో యూనియన్ నాయకుల పాల్గొన్నారు.

**9వ రోజు దీక్షలో కూర్చున్న మాల మహానాడు నాయకులు....**

9వ రోజు మంగళవారం దీక్షలో చేర్యాల మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ చేయకపోతే అధికార పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని తెలిపారు. సంఘీభావం తెలిపిన వారు కొమ్మునర్సింగరావు, అందె అశోక్, తడక లింగం, కందుకూరి సిద్ధిలింగం, మిట్టపల్లి నారాయణరెడ్డి ఉన్నారు.

## పేదలకు వరం సిఎం రిలీఫ్‌ఫండ్

### కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని 12వ వార్డు కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వార్డుకు చెందిన నాయిని మమతకు రూ.44వేలు, ఎజాజ్‌కు రూ.40 వేల చొప్పున సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు పార్టీలకు అతీతంగా ప్రతి అర్హునికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ 12వ వార్డు అధ్యక్షులు జమీల్, అక్బర్, బండి స్వామి, మధు, నాయిని నర్సయ్య, బాలరాజు, బండి విజయ్, శ్రీకాంత్, ఎర్ర మల్లేశం, నాగరాజు, సంతోష్, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గణపతి నవరాత్రోత్సవాలు

**కొమురవెల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి దేవాలయం వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడు నిత్యాపూజలందుకుంటున్నారు. ఇందులో భాగంగా మంగళవారం గణపతి పూజ, పుణ్యాహావాచనం, అఖండ దీపస్థాపన, అ oకురారోపణ, పంచకలశస్థాపన, నవగ్రహ మండప దేవతారాధన, ప్రధాన కలశ స్థాపన, శ్రీమహగణపతి, ప్రాణప్రతిష్ట, మంత్ర జపం, గణపతి సహస్రనామ మంత్రం తదితర పూజలను నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు వినాయకుడికి ఉదయం, సాయంత్రం పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అలయ ఎఈవో అంజయ్య, చైర్మన్ గీస బిక్షపతి, సూపరింటెండెంట్ నీల శేఖర్, ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, అలయ అర్చకులు, వేద పాఠశాల విద్యార్థులు, వేద పంతుల్లు, ధర్మకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### గజ్వేల్‌లో...

**గజ్వేల్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** గజ్వేల్ పట్టణంలోని 12వ వార్డులో కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు నవరాత్రోత్సవాలలో భాగంగా నిత్యాపూజలందుకుంటున్నారు. ప్రతి నిత్యం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం గణనాథుడికి అభిషేక పూజ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో శివగణేష్ యూత్ సభ్యులు ప్రేమ్‌కుమార్, బిక్షపతి, నాగరాజు, చందు, శ్రీకాంత్, బండి స్వామి, మహేష్, మల్లేశం, వినాయ్‌కుమార్, ప్రవీణ్, నిఖిల్ పాల్గొన్నారు.

### చిన్నశంకరంపేటలో...

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని గ్రామాలలో వివిధ రూపాలలో గణనాధులను ఏర్పాటు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గణేష్ మంటపాల నిర్వాహకులు రంగురంగుల విద్యుత్ దీపాలతో, పూలతో సర్వాంగ సుందరంగా మంటపాలను ముస్తాబు చేశారు.

## వినాయక నవరాత్రుల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

**గజ్వేల్, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త):** వినాయక నవరాత్రుల్లో భాగంగా మంగళవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులోని వెంకటేశ్వరాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయకునికి, 19వ వార్డులోని భారత్‌నగర్‌లో సిరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకునికి మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా మండపాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు, బొగ్గుల చందు, వార్డు అధ్యక్షులు, మండపం వ్యవస్థాపకులు, ఎఫ్ఎఫ్‌యు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతికి ప్రత్యేక పూజలు

**మర్కుక్, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలోని రామాలయం వద్ద ఏర్పాటుచేసిన మట్టి గణనాథునికి ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, నాచారం మాజీ చైర్మన్ హరిపంతులులు కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి గణనాథుల ఏర్పాటు ఎంతో మంచిదని, ప్రకృతి పరిరక్షణలో భాగంగా వివిధ మండప నిర్వాహకులు మట్టి గణపతులను ఏర్పాటు చేయడం ఎంతో మంచిదని తెలిపారు. రామాలయంలో 12 సంవత్సరాలుగా మట్టిగణపతిని ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు చేయడం, లడ్డూకు ప్రత్యేక విశిష్టత ఉందని, రూ.25వేలతో మొదలుకొని గత ఏడాది రూ.83వేలకు లడ్డూ వేలం జరిగిందని గుర్తుచేశారు. ఈ ఉత్సవాలలో భాగంగా నిర్వహించే భజన, పూజల్లో భక్తులు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సిఎం సహాయనిధి

### ఎంపిటిసిల రాష్ట్ర నాయకుడు దేవి రవీందర్

**కొండపాక, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** ఖరీదైన వైద్యం చేయించుకొని నిరుపేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకే సీఎం సహాయనిధి ఉపయోగ పడుతుందని ఎంపిటిసీ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. లకుడారంలో సోమవారం తపస్‌పల్లికి చెందిన ఈగ రాముకు రూ 60 వేల, చిన్నకిష్టాపూర్ నవీన్ కుమార్‌కు రూ॥ 60 వేల, కుకునూరుపల్లికి చెందిన కనకయ్యకు రూ॥ 17 వేల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఖరిధూన వైద్యం చేయించుకొని ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకొకుండా సీఎం సహాయనిధి కాపాడుతుందన్నారు. సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్నారని తెలిపారు. ప్రజల కోసం పని చేస్తున్న ఈ బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలువాలని కోరారు. కార్యక్రమంలో దేవి నరి ్సలు, శ్రీకాంత్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బివిఆర్ఐటి విద్యార్థినికి మైక్రోసాఫ్ట్ కంపెనీలో ప్లేస్‌మెంట్

**నర్సాపూర్, సెప్టెంబర్ 19.ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్ఐటి కళాశాలలో సిఎస్‌సి నాలుగవ సంవత్సరం చదువుతున్న సంహిత అనే విద్యార్థినికి మైక్రోసాఫ్ట్ కంపెనీలో ఫ్రీ ప్లేస్ మెంట్ అవకాశం వచ్చింది. ఈసందర్భంగా కళాశాలలో సిలబస్ లో బాగంగా నిర్వహించిన ఎపిటి , సిఆర్‌టి శిక్షణ ఇవ్వడం జరిగింది, ప్లేస్ మెంట్ లో మా బ్రాంచి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించారని వీరందరి సహాయ సహకారంతో నేను మూడవ సంవత్సరంలోనే మైక్రోసాఫ్ట్ కంపెనీలో నెలకు 1లక్ష 25 వేలు రెండు నెలల ఇంటర్న్‌షిఫ్‌లో నా పనితీరు ప్రకారం నాకు సంవత్సరానికి 52 లక్షలతో ఫ్రీప్లేస్‌మెంట్ ఆఫర్ అవకాశం దక్కిందన్నారు. నన్ను ప్రోత్సహించి సహకరించిన మా ఉపాధ్యాయురాలు పల్లవి మేడం, హెచ్ఓడి మధుబాబు, ప్లేస్ మెంట్ ఆఫిసర్ బంగ్రరాజు, ప్రిన్సిపాల్ సంజయ్ దూబే, బివిఆర్ఐటి చైర్మన్ విష్ణురాజు, వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజ్‌గోపాల్, విష్ణు విధ్యా సంస్థల కార్యదర్శి ఆదిత్య విస్సం లకు ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.

## గుండెపోటుతో పాపన్నపేట విఓఏ మృతి

**పాపన్నపేట, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** పాపన్నపేట వెలుగు గ్రామ సమైఖ్య సంఘంలో విఓఏగా విధులు నిర్వహిస్తున్న మధునాల లక్ష్మణ్(50) సోమవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందాడు. మహిళల అర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించిన లక్ష్మణ్ మృతి చెందడం మహిళా సంఘాలకు తీరని లోటని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విఓఏల సంఘం జిల్లా యూనియన్ అధ్యక్షులు కొప్పోల్ సాయగౌడ్, మంగదేవి, వెంకటలక్ష్మి, పరమాత్మ, కిష్టయ్య, వనిత, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు

## అంగన్‌వాడీల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు

**న్యాల్‌కల్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట అంగన్‌వాడిలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మంగళవారం మద్దతు ప్రకటించింది. దీక్షా శిబిరానికి కాంగ్రెస్ నాయకులు చేరుకుని అంగన్‌వాడీలకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ సిద్దిలింగయ్య స్వామి మాట్లాడుతూ అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె న్యాయపరమైనదన్నారు. త్వరలో ఏర్పడే కాంగ్రెస్‌ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిస్తుందని హామి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## 9వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల సమ్మె



ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

**మునిపల్లి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె మంగళవారంతో 9వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరాన్ని మంగళవారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు రమేష్, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భూషణంలు హాజరై సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రవీణ్, రమేష్, భూషణంలు మాట్లాడుతూ 9 రోజులుగా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడిలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినే లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అంగన్‌వాడిలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు నగేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రమేష్‌గౌడ్, అంగన్‌వాడి యూనియన్ నాయకులు నాగరాణి, లక్ష్మి, మీనాక్షి, కమల, విజయలక్ష్మి, అలవేణి, వెంకటమ్మ, నాగలత, పుష్పలత, రజిత, రేణుక, అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్



వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** గణేశ నిమజ్జనం కోసం ఓల్డ్ రామచంద్రపురంలో ఉన్న రాయసముద్రం చెరువు వద్ద ఉన్న కోనేరును మంగళవారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గణనాథులు చెరువుకు వచ్చే ప్రాంతాలలో విద్యుత్ వైర్లు కిందకు వేలాడకుండా ఉండేలా చూసుకోవాలని, అలాగే విద్యుత్ వెలుగులు విరజిమ్మేలా చూసుకోవాలని, రోడ్లపై గుంతలు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించామన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్, ఎస్ఐ భూపాల్, లా అండ్ ఆర్డర్ ఎస్ఐ శశికాంత్, శానిటేషన్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, విద్యుత్ ఏఈ రామ్మోహన్, ఇంజనీరింగ్ ఏఈ ప్రభు, ఎంతమాలజి సూపర్‌వైజర్ మల్లికార్జున్, విద్యుత్, శానిటేషన్ శాఖ సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు కిరణ్ గౌడ్, చిగురు శ్రీను, సిఎం మల్లేష్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## దత్తగిరి ఆశ్రమంలో ఘనంగా వినాయక చవితి



ఆశ్రమంలో వినాయకుడికి పూజలు చేస్తున్న పీఠాధిపతులు

**ఝరాసంగం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** బర్దీపూర్ గ్రామంలోని శ్రీదత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో సోమవారం వినాయక చవితి ఉత్సవాన్ని పురస్కరించుకుని పార్వతీదేవి తనయుడు విఘ్నేశ్వరుడిని ప్రతిష్టించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతులు అవదూత గిరి మహారాజ్(అప్పగారు), డాక్టర్ సిద్దేశ్వరస్వామి మహారాజ్ వినాయకుడికి అభిషేకం, బిల్వార్చన, మహా నైవేద్యం, మహా మంగళహారతి నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు చేరుకున్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. వైదిక పాఠశాల విద్యార్థులు వేద మంత్రాలు వల్లిస్తుండగా లంబోదరుడికి ప్రత్యేక పూజలు కొనసాగాయి.

## మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**మెదక్ అర్బన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో మంగళవారం పార్లమెంట్‌లో చట్టసభల్లో మహిళల రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంగా మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద మహిళా మోర్చా అధ్యక్షురాలు బెండ వీణ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అయినప్పటికీ మహిళల గురించి గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీ మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్‌ను కల్పించాలని ప్రవేశపెట్టిన బిల్లుకు మద్దతుగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం సంతోషకరమన్నారు. రాబోయే రోజుల్లో చట్టసభల్లో 33 శాతం మహిళలు ఉండబోతున్నారని, ఈ సందర్భంగా మోడీ క్యాబినెట్‌కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో మహిళలు అందరూ ఇటు రాష్ట్రం లో, అటు దేశంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పరచడంలో సంపూర్ణ మద్ధతు ఇస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీచైర్మన్ బాలయ్య, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సంగీత, పట్టణ అధ్యక్షురాలు ప్రవళిక, రామాయంపేట మండల అధ్యక్షులు లావణ్య, శంకరంపేట మండల అ ధ్యక్షులు మంజుల, బీజేపీ పట్టణ పార్టీ అధ్యక్షులు నాయిని ప్రసాద్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు బక్కవారి శివ, బీజేవైఎం నాయకులు సతీష్, రాహుల్, సన్నీ, బబ్లు పాల్గొన్నారు.



ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

# సాదసీదాగా మండల సర్వసభ్య సమావేశం

**మునిపల్లి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** ఎంపిపి అధ్యక్షులు శైలజా శివశంకర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. సమావేశంలో సమస్యలు తెలిపే సభ్యులు, సభ్యుల ప్రశ్నలకు సమాధానాంచెప్పే అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడంతో సమావేశం సప్పగా కొన సాగింది. విద్య, విద్యుత్ శాఖల అధికారులు పలు సమావేశాలకు గైర్హాజరవుతూ ఉండటంతో ఎంపిడిఓ హరి నందన్‌రావు సభలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులకు అధికారులపై ఫిర్యాదు చేస్తామన్నారు. విద్యార్థుల కోసమే గ్రామాలకు బస్సు లను నడుపుతున్నట్లుగా ఉందని, విద్యాలయాలకు సెలవులు ఉన్న రోజుల్లో బస్సులు సక్రమంగా రావడం లేదని జడ్పీటిసి సభ్యురాలు పైతర మీనాక్షిసాయి కుమార్ సదాశివపేట ఆర్టీసి అధికారి ప్రకాష్ దృష్టికి తేగా ప్రయాణీకులు బస్సులో ఎక్కువగా ప్రయాణించడంలేదని, ప్రజలు బస్సులోనే ప్రయాణం చేసేలా సహకరించాలని ప్రకాశ్ బదులి చ్చారు. అంగన్‌వాడి ఉద్యోగులు ధర్నా నిర్వహిస్తున్నందున ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ రేణుకకు ఎంపిడిఓ హరినందన్ రావు సూచించారు. విద్యుత్‌సమస్యలపై మునిపల్లి సర్పంచ్ రమేష్ సభ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఎంపిపి శైలజ, జడ్పీటిసి మీనాక్షి, ఎంపిడిఓ హరి నందన్‌రావు, రెవిన్యూ అధికారిణి తేన్మోజి, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు

## మొక్కలను నాటి సంరక్షించాలి : డిఆర్‌డివో శ్రీనివాస్

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణను అందరూ బాధ్యత అని డీఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గవ్వలపల్లి, కొర్విపల్లి, అంబాజీపేట గ్రామాల్లోని నర్సరి, పల్లె ప్రకృతి వనంలోని మొక్కలను పరిశీలించారు. ప్రధాన రహదారి వెంట వాడిపోయిన చెట్లను తొలగించి వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటి ట్రీ గార్డులను ఏర్పాటుచేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్యం లోపించకుండా చూడాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వైద్యసిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాలలో పర్యటించి అవగాహన కల్పించాలని సూచించారు. నీటి ట్యాంకులను శుభ్రం చేయించేలా పంచాయతీ కార్యదర్శులు చొరవ తిసుకోవలన్నారు. గ్రామాధికారులు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట ఎంపీడీవో ప్రవీణ్, ఏపివో వెంకటసాయి గౌడ్‌లు ఉన్నారు.

## విద్యార్థులకు కరాటే బెల్టుల ప్రదానం



కరాటే బెల్ట్ ప్రదానోత్సవం విద్యార్థులు

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** కరాటే శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులకు, కరాటే బెల్టులను ప్రదానం చేశారు. మాస్టర్ మైండ్ స్కూల్ పటాన్‌చెరు మండల ఇంద్రేశంలో లక్ష్యం శోటోకన్ కరాటే అకాడెమీ ఇండియా ఆధ్వర్యంలో బెల్ట్‌ల ప్రదోనోత్సవం జరిగినదని కోచ్ సేన్‌సాయి ఎస్. అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. బెల్ట్‌ల పోటీలలో వివిధ రకాల బెల్ట్‌ల ప్రదానోత్సవం జరిగిందన్నారు. కరాటే బెల్ట్‌ల ప్రదానోత్సానికి దాదాపు 30 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాస్టర్ మైండ్‌స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు దీప ప్రవీణ్ హాజరై, వివిధ బెల్ట్‌లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుండి కరాటేలో రాణించాలని సూచించారు. కరాటే విరుచుకోవడం వలన మనల్ని మనం సంరక్షించుకోవడానికి వీలవుతుందన్నారు. ముఖ్యంగా మహిళలు కరాటే నేర్చుకొని అందరికీ ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు.

## కేతకీ ఆలయ హుండీ ఆదాయం రూ. 35 లక్షలు



శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయ హుండీని లెక్కిస్తున్న సిబ్బంది తదితరులు

**ఝరాసంగం, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీకేతకి సంగమేశ్వర స్వామి ఆలయ హుండీని మంగళవారం లెక్కించినట్లు ఇఓ శశిధర్ పేర్కొన్నారు. ఆలయానికి భక్తులు మొక్కుబడిలో భాగంగా చెల్లించుకున్న డబ్బులను మంగళవారం సిరిసిల్ల జిల్లా శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి బాధ్యులు పోలీసుల నిఘా నీడలో హుండీని లెక్కించినట్లు పేర్కొన్నారు. భక్తులు 41 రోజుల పాటు సమర్పించుకున్న హుండీ ఆదాయం 35 లక్షల 19వేల, 378 రూపాయలు వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ రంగారావు, ఆలయ ఇఓ శశిధర్, ఆలయ కమిటి చైర్మన్, సభ్యులు నీల వెంకటేశం, నాగన్న, లక్ష్మయ్య, సంగన్న ముదిరాజ్, నారాయణరెడ్డి, రాజన్న ఆలయ అర్చకులు, పోలీసులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**-అడిషనల్ డిసిపి మల్లారెడ్డి**

**వర్గల్, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త):** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ డిసిపి ఎస్.మల్లారెడ్డి, గజ్వేల్ రూరల్ సిఐ జానకిరామ్ రెడ్డి సూచించారు. వర్గల్ మండల పరిధిలోని గౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు బాలికల, మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షీటీమ్ యొక్క ప్రాముఖ్యత, విధుల గురించి, సైబర్ నేరాల గురించి వివరించారు. సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియా వల్ల కలిగే నష్టాలు, లాభాలు, గతంలో జరిగిన నేరాల గురించి తెలిపారు. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలి, ఎవరైనా వేధింపులకు గురిచేసినా, అవహేలనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే డయల్ 100కు లేదా సిద్దిపేట షీటీమ్ నెం.8712667434 లేదా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ నెం.9494639498, సిద్దిపేట మహిళా పోలీస్‌స్టేషన్ 8712667435 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరారం ఎస్ఐ విజయభాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రారెడ్డి, అధ్యాపకులు, గజ్వేల్ షీటీమ్ సిబ్బంది శ్రీరాములు, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్ళు శ్యామల, లావణ్య, కానిస్టేబుళ్ళు మహేష్, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## నూతన భవన నిర్మాణానికి నిధుల మంజూరుకు వినతి

**కొండపాక, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** పద్మశాలి సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరి చేయాలని ఆర్థిక మంత్రి హరీష్‌రావుకు దుద్దెడ పద్మశాలి సంఘం సభ్యులు వినతి పత్రం అందించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి నూతన శవన నిర్మాణానికి నిధులు మంజూరి చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన మంత్రి గడ ప్రత్యేకధికారి ముత్యంరెడ్డికి నిధులు మంజూరి చేయాలని ఫోన్‌లో ఆదేశించినట్లు సంఘం సభ్యులు తెలిపారు. మంత్రిని గ్రామ సర్పంచ్ అరెపల్లి మహదేవ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ ఆధ్వర్యంలో కలిశారు. వారి వెంట సంఘం అధ్యక్షుడు బొజ్జ మహదేవ్, సభ్యులు లక్ష్మినారాయణ, శ్రీనివాస్, వడ్లకొండ శ్రీహరి, నాయకులు పిల్లి నాగరాజు, ఎంపిటిసి గురజాడ బాలాజీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మంచాల చిన్న శ్రీనివాస్, చిలుముల రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలి భవన నిర్మాణం కోసం మంత్రికి వినతి పత్రం అందజేసిన నేతలు



చందంపేటలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఎల్పీవో రాజేంద్రప్రసాద్

## స్వచ్ఛతాహి సేవ అందరి బాధ్యత : డీఎల్పీవో

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 19,ప్రభాతవార్త:** స్వచ్ఛతాహి సేవ అందరి బాధ్యత అని డీఎల్పీవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. మంగళవారం మండల పరిధి చందంపేటలో జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు తమ చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, ఆరు బయట చెత్తను వేయకూడదని, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరిపై ఉన్న పెద్ద బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, సర్పంచి శ్రీలత, పంచాయతీ కార్యదర్శి అనురాధ తదితరులున్నారు.

## దళితబంధు లబ్ధిదారులకు అవగాహన సదస్సు

**నిజాంపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నగరం తండా గ్రామంలో 43 మంది రెండోవిడత దళిత బంధు పథకానికి ఎంపికైన వారికి మంగళవారం ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో విడత దళతబంధు సంబందించి నగరం తాండా గ్రామంలో 43 మంది లబ్దిదారులు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన లబ్దిదారులు బ్యాంకు మిత్ర అధికారులకు ఆధార్, పాన్‌కార్డ్, ఓటర్ ఐడి, రేషన్ కార్డు పారాలను అందజేయాలన్నారు. అదేవిధంగా ఏపీజీవీబీ బ్యాంకులో ప్రభుత్వం ద్వారా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించినట్లైతే మిత్తి తక్కువ అవుతుందని, తిరిగి రుణాలు పొందాలంటే పాత బకాయిలు చెల్లించి బ్యాంకు అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరం తాండా గ్రామ సర్పంచ్ గేమ్సింగ్, ఉప సర్పంచ్ సత్యవ్వ, ఎంపీటీసీ లలిత రవి, ఛానల్ మేనేజర్ వెంకటేష్, శంకరయ్య, బ్యాంకు మిత్ర మురళి, రవి, తుమ్మల రమేష్, గ్రామస్థులు ఉప్పలయ్య, నర్సింలు, రఘుపతి, మధు, సంజీవులు, బాలయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 19,ప్రభాతవార్త:** ప్రపంచపు తొలి వాస్తు శిల్పి,సృష్టికర్తగా పేరొందిన విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలను ఆదివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అలాగే పట్టణంలోని రాధా స్టీల్ పరిశ్రమలో విశ్వకర్మ జయంతి వేడకలను నిర్వహించారు. సృష్టికి మూలం విశ్వకర్మ అని, భగవంతుని ఆరాధనతో కార్మికులకు మేలు జరుగుతుందని రాధా స్టీల్ పరిశ్రమ ఎండీ సునిల్‌షరాఫ్ తెలిపారు. ప్రతి పరిశ్రమలో విశ్వకర్మ భగవంతుడిని కొలుస్తారని, దేవతా మూర్తులకు ఆయుదాలను తయారు చేసి ఇచ్చిన విశ్వకర్మ అని అన్నారు. అనంతరం అన్నధాన కార్యక్రమం నిర్వహిచారు. కార్యక్రమంలో గుప్తా, కార్మికులు పాల్గొన్నారు.

## ఉర్సు ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**జోగిపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్నాసాగర్ ఉర్సు ముగింపు ఉత్సవాల్లో అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ నెల 17 నుంచి ఇక్కడ ఉర్సు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.కాగా ఉర్సు ముగింపులో భాగంగా మంగళవారం చంటి క్రాంతికిరన్ పాల్గొన్నారు. దర్గా హజ్రత్‌ఖలీల్ అహ్మద్ పాషాఖాద్రి ఆయనతో ప్రత్యేకపూజలు చేయించారు. కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు జైపాల్‌రెడ్డి, ఎంపిపి బాలయ్య, మండలపార్టీ అధ్యక్షులు లక్ష్మీకాంత రెడ్డి, సర్పంచు దుర్గయ్యలతోపాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన ట్రైడెంట్ కార్మికులు

**జహీరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలోని ట్రైడెంట్ చక్కర కర్మాగార కార్మికులు మంగళవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు ఎంజి రాములు యాదవ్, జిఎం ప్రసాద్‌లు పూజా కార్యక్రమాలు నిర్వహించి కార్మికులను విధుల్లో చేర్చుకున్నారు. కర్మాగారిన్ని గత సంవత్సరం లీజుకు తీసుకున్న యాజమాన్యం గడువు పూర్తి అవడంతో కర్మాగార అసలు యజమాని రామ్‌నాథ్, కిజర్‌యాపైల ఆధ్వర్యంలో కర్మాగారం పునప్రారంభం అయింది. నవంబర్ మాసంలో చెరుకును కర్మాగారంలో గానుగాడించనున్నట్లు రామ్‌నాథ్, కిజర్‌యాపైలు తెలిపారు. కర్మాగారాన్ని ఎవరికి అమ్మే ఆలోచన లేదని, మూత వేసే అలోచన అసేల లేదని, తప్పుడు పుకార్లను రైతులు నమ్మవద్దన్నారు. 90 కోట్లతో ఈతనాల్ తయారీ ప్లాంట్‌ను ప్రారంబించి కర్మాగారాన్ని లాభాల బటలోకి తీసుకువస్తామని వారు పేర్కొన్నారు. రైతుల చెరుకు బకాయిలను త్వరలోనే చెల్లిస్తామని వివరించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ

**నర్సాపూర్, సెప్టెంబర్ 19.ప్రభాతవార్త:** పట్టణంలోని బస్టాండ్ వద్ద సోమవారం వినాయక చవితి పండగను పురస్కరించుకొని లయన్స్ క్లబ్ అఫ్ స్నేహబందు నర్సాపూర్ అధ్వర్యంలో 251 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డైరెక్టర్ బుచ్చేష్ యాదవ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను పూజించాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి కొండా శ్రీకాంత్, క్లబ్ కోశాధికారి జైపాల్,ప్రతినిదులు ఆకుల సుధాకర్, పి. ఆనంద్‌కుమార్, నర్సింహారెడ్డి, మాణిక్యంగౌడ్, వెంకటస్వామిగౌడ్, పాల్గొటన్నారు.

## అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్ సీజ్

**జోగిపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గైబప్ప తెలిపారు. అందోలు గుట్ట నుంచి అక్రమంగా మొరం తరలిస్తుండగా కొంతమంది బిఆర్ఎస్ నాయకులు సోమవారం వేకువజామున అడ్డుకొని పోలీసులకు సమాచారం ఇవ్వటంతో, పోలీసులు అక్కడికి చేరుకుని అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈమేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తన్నట్లు జోగిపేట ఎస్ఐ గైబప్ప తెలిపారు.

## నాచగిరిలో స్వామివారి జన్మ నక్షత్ర వేడుకలు

**వర్గల్, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నాచగిరి శ్రీలక్ష్మీ నృసింహ్మాస్వామి దేవాలయంలో మంగళవారం స్వామివారి జన్మనక్షత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణ, పూజలతోపాటు స్వాతి నక్షత్ర హోమాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ పర్యవేక్షణలో వేదపండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## మండలంలో కొలువుదీరిన గణపతులు

**న్యాల్‌కల్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రథమ పూజలందుకునే వినాయక విగ్రహాలను భక్తులు ప్రతిష్టించుకున్నారు. గ్రామాల్లోని ఆలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేంగా ఏర్పాటు చేసుకున్న మండపాల్లో పార్వతీ తనయుడు ఏకదంతుడి విగ్రహాలను బోలో గణేశ్ మహారాజ్‌కి జై, గణపతి మప్పామోరియాలాంటి నినాదల మధ్య విగ్రహాలను ప్రతిష్టించుకున్నారు. వేద పండితులు వేద మంత్రాలు వల్లిస్తుండగా బొజ్జగణపయ్యను నెలకొల్పుకుని పూజలు చేశారు.

**పుల్కల్ మండలంలో...**

**పుల్కల్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గణపతి విగ్రహాలను ప్రతిష్టించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చౌటకూరుమండలంలో వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏకంగా 10 వినాయక విగ్రహాలను ప్రతిష్టించుకున్నారు. పుల్కల్‌లో మల్లికార్జున మందిరం వద్ద మల్లికార్జున యూత్ ఆధ్వర్యంలో వినాయకుడిని నెలకొల్పి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత 26 సంవత్సరాలుగా మల్లికార్జున యూత్ ఆధ్వర్యంలో ఆలయంలో గణపతిని ప్రతిష్టించుకుని ఉత్సవాలను జరుపుకుంటూ వస్తున్నారు.

**వెల్దుర్తి మండలంలో...**

**వెల్దుర్తి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** ఉమ్మడి వెల్దుర్తి మండల వ్యాప్తంగా గణేషుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి గ్రామంలోని గల్లీల్లో, యువజన సంఘాల వద్ద గణేష్ మండపాలను ఎంతో అందంగా ఏర్పాటు చేశారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం వేళ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో గణేషుని నవరాత్రి ఉత్సవాలు కోలాహలంగా కొనసాగుతున్నాయి. భక్తులు తండోపతండాలుగా గణేష్ మండపాల వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. విద్యుత్ దీపాలతో అలంకరించిన వినాయక మండపాల ఆకట్టుకుంటున్నాయి.

**కొల్చారం మండలంలో...**

**కొల్చారం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** వినాయక చవితి పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించిన మండపాలను ఏర్పాటు చేసి గణనాథులకు మొదటి రోజు పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వినాయక విగ్రహాలను డప్పుచప్పుళ్లతో మండపాల వద్దకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు, ప్రజాప్రతినిధులు పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. రెండవ రోజైన మంగళవారం గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**జహీరాబాద్ మండలంలో...**

**జహీరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** వినాయక చవితి వేడుకలను సోమవారం పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్టించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలను అందంగా అలంకరించుకుని విఘ్నేశ్వర విగ్రహాలను ప్రతిష్టించుకుని భక్తులు పూజలు నిర్వహించారు. పండగను పురస్కరించుకుని ఆలయాలు, వాడలు భక్తులతో సందడిగా మారాయి. పండగను పురష్కరించుకుని పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తూ శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

**రామాయంపేటలో...**

**రామాయంపేట, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** రామాయంపేట మండలంలో వినాయకచవితి పర్వదినం వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోను పట్టణంలోనూ ప్రజలు పెద్ద సంఖ్యలో వినాయక మంటపాలను ఏర్పాటు చేశారు. వినాయకుని మంటపాలను విద్యుత్‌దీపాలతో,పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. నవరాత్రుల సందర్భంగా మంటపాల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ఉండటం కోసం ముందస్తుగా విద్యుత్ శాఖ అధికారులు తగిన జాగ్రత్తలు ఏర్పాటు చేశారు. అలాగే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. వినాయకుని మంటపాల వద్ద అజాగ్రత్తగా ఉండకుండా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## ఖమ్మంపల్లిలో గణపతిని దర్శించుకున్న జడ్పీటిసి దంపతులు

**మునిపల్లి, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో నెలకొల్పిన వినాయకుడిని జడ్పీటిసి సభ్యులు పైతర మీనాక్షి దంపతులు మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఏకదండుడికి జడ్పీటిసి పైతర మీనాక్షి, పీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పైతర సాయికుమార్‌లు బ్రాహ్మణులు మంత్రాలువల్లిస్తుండగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండపాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకోవాలని, నిమర్జనం సైతం భజనలుచేస్తూ లంబోదరుడిని చెరువులవద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లగా జాగ్రత్తలు వహిస్తూ ఏకదండుడిని గంగమ్మ ఒడికి చేర్చాలని నిర్వాహకులకు, మండల ప్రజలకు జడ్పీటిసి పైతర మీనాక్షి సాయికుమార్ సూచించారు.

## కేన్ కమిషనర్‌ను కలిసిన ఢిల్లీ వసంత్

**జహీరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** చెరుకు రైతుల బకాయి బిల్లుల విషయమై సామాజిక ఉద్యమ కారులు, బిఆర్ఎస్ నాయకులు ఢిల్లీ వసంత్ తన బృంధం సభ్యులతో కలిసి మంగళవారం అసిస్టెంట్ కేన్ కమిషనర్ రాజశేఖర్‌ను కలిశారు. కర్మాగార యాజమాన్యం రైతుల చెరుకు బకాయిలను ఈనెల 20వ తేదీలోపు చెల్లిస్తామని హామి చేసిందని కమిషన్ దృష్టికి తెచ్చినట్లు ఢిల్లీ వసంత్ పేర్కొన్నారు. రైతుల బకాయిలు వెంటనే చెల్లించేలా కర్మాగార యాజమాన్యంపై వత్తిడి తేవాలని సూచించామన్నారు. కార్యక్రమం లో రైతు సంఘం నాయకులు బిల్లిపురం మాధవరెడ్డి, మహిపాల్‌యాదవ్ ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలి : మున్సిపల్ చైర్మన్

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛతా పాటించాలని రామాయంపేట మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం నాడు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో బాగంగా కేసీఆర్ కాలనీలో హరితహారం మొక్కలు నాటారు. అదే మాదిరిగా పట్టణంలోని పాఠశాలల యందు ప్రభుత్వ హైస్కూల్ మరియు జూనియర్ కాలేజ్ నందు విద్యార్థినీ విద్యార్థులకు ఈ యొక్క కార్యక్రమంపైన, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయు విధానము దానివల్ల మనము ఆరోగ్యము ఉండటము, లాభ నష్టాల గురించి విద్యార్థులకు తెలియజేసి దాన్ని పాటించవలనని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఉమాదేవితో పాటు వార్డు ఆఫీసర్‌లు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ బిసిబంధు ఇవ్వాలి

**బిసి సంక్షేమ సంఘం మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరియాదవ్**

**నార్సింగి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికీ బీసీ బందు ఇవ్వాలని, మెదక్ జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఉపాధ్యక్షుడు యాదగిరి యాదవ్ అన్నారు. మంగళవారం నార్సింగిలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల కుల వృత్తుల అభివృద్ధి కోసం అందిస్తున్న బీసీ బంద్ నార్సింగి మండలంలో బీసీలు సుమారు 300 మంది అప్లైచేయగా ఎంపికలో మండలంలో భారీగా అవకతవకలు జరుగుచున్నాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, వారికి నచ్చిన వారి పేర్లు రాసి అర్హులైన పేదవారికి దక్కకుండా అధికారులతో కుమ్మక్కై వారి ఇష్టానుసారంగా లబ్ధిదారుల ఎంపి జరుగుతుందని తెలుస్తుందని అలాకానీ జరిగినట్లయితే ఊరుకునేది లేదని, బీసీ బందు అప్లై చేసుకున్న అర్హులందరికీ బీసీ బందు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలు అందరము కలిసి కలెక్టరేట్ ముట్టడిస్తామని డిమాండ్ చేశారు.

## రైతుల సమస్య పరిష్కరించాలి : తుడుం శ్రీనివాస్

**గుమ్మడిదల, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** మండల కేంద్రలోని సర్వే నంబర్ 109 లో దళిత రైతులు సుమారు 32 మంది ఉంటారని వారికి 33 సంవత్సరాల క్రితం పట్టా సర్టిఫికెట్ ఇచ్చిన పాస్బుక్కులు ఇవ్వలేదని రైతుబంధు, రైతు బీమా పొందలేక అవస్థలు గురవుతున్నారని వారన్నారు. టీపాణి ప్రకారం వారికి పట్టాపాస్ బుక్కులు పొజిషన్ చూయించి రైతులకు న్యాయం చేయాలని మంగళవారం ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తుడుం శ్రీనివాస్, ఎంటికి మల్లయ్య, దప్పు శ్రీనివాస్, సుధాకర్, కుమార్, లక్ష్మణ్, రమేష్, పద్మారావు, మహిళా రైతులు కొమరమ్మ, యాదమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న దళిత రైతులు